నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

గురువారం 19 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 19, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES


# కరీంనగర్ నుంచే అగ్గి పుట్టాలి

ఆ అగ్ని కీలల్లో కాంగ్రెస్, బీజేపీ కొట్టుకుపోవాలి..

మరోసారి తప్పు చేయద్దు.. గోస పడద్దు

- కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగులనే
- ఆయనపై పోటీ అంటేనే భయపడుతున్నరు
- బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ ఆశీర్వదించాలి
- మీరు వేసే ప్రతి ఓటూ కేసీఆర్‌ను బలపరుస్తుంది
- మరోసారి గెలిపిస్తే మరిన్ని కొత్త పథకాలు
- చిల్లర రాజకీయాలు చేసెటోళ్ల మాటలు నమ్మద్దు
- బండి సంజయ్ ఎంపీగా గెలిచి చేసిందేమీ లేదు?
- కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్

.. 2లో



కరీంనగర్: ప్రజా ఆశీర్వాద సభలో నినదిస్తున్న మంత్రి కేటీఆర్



కరీంనగర్: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు

2009 నవంబర్ 29న అల్గునూర్ చౌరస్తాలో కేసీఆర్ అరెస్ట్ అయినప్పుడు అంటుకున్న అగ్గి తెలంగాణ వచ్చే వరకు ఆరలేదని, ఇప్పుడు నవంబర్ 30న మళ్లీ కరీంనగర్‌లో అగ్గి పుట్టాలని, ఆ అగ్ని కీలల్లో కాంగ్రెస్, బీజేపీ దహించుకుపోవాలని, కొట్టుకుపోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌కు మరోసారి కాబోయే ఎమ్మెల్యే గంగుల కమలాకరేనని స్పష్టం చేశారు. ఆయనపై పోటీ అంటే పోచమ్మ గుడి ముందు కట్టేసిన పొట్టేలులాగే ఉంటుందని, అందుకే భయపడి తలో దిక్కు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం కరీంనగర్‌లోని ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్‌కో బీజేపీకో ఓటేసి రాష్ట్రాన్ని ఢిల్లీ చేతిలో పెడదామా..? మన బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటేసి తండ్రి లాంటి కేసీఆర్ చేతిలో పెడదామా..? ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తప్పు చేసి 58 ఏండ్లు గోసపడ్డామని, ఇప్పుడు మరో తప్పు చేసి ఆ పరిస్థితులను పునరావృతం చేసుకోవద్దని సూచించారు.

**- కరీంనగర్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)**

## చల్మెడకు బీ ఫాం

అందించిన పార్టీ అధినేత కేసీఆర్



సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీఫాం అందుకుంటున్న వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా బుధవారం ప్రగతిభవన్‌లో వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు బీ ఫాం అందుకున్నారు. అనంతరం వేములవాడ నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలపై సీఎంతో చర్చించారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చల్మెడకు సీఎం మార్గనిర్దేశం చేశారు.

**- వేములవాడ, అక్టోబర్ 18**





మంగళ వారం సిరిసిల్లలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు

# బీఆర్ఎస్‌లో జోష్

ప్రజాఆశీర్వాదసభ గ్రాండ్ సక్సెస్ కావడంతో పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపింది. సిరిసిల్లలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు ఊహించనివిధంగా జనం పెద్దసంఖ్యలో తరలిరావడంతో పార్టీ శ్రేణులకు జోష్‌వచ్చింది. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అధినేత పిలుపునివ్వడంతో పార్టీ యంత్రాంగం కదనరంగం వైపు దూసుకెళ్తున్నది. అభివృద్ధి, సంక్షేమాన్ని గడపగడపకూ వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నది.

**- రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)**

- సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్‌తో క్యాడర్‌లో నూతనోత్సాహం
- ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు

.. 6లో

## ప్రజాఆశీర్వాద సభ విజయవంతం



తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్

- తరలివచ్చిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు
- జనసందోహాన్ని చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్
- ఇదే ఐక్యతతో రామన్నకు లక్ష మెజార్టీ అందిద్దాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్

.. 8లో

## ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా



చొప్పదండి : ఆర్నకొండలో వృద్ధుడితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- చొప్పదండి మండలంలో విస్తృత ప్రచారం

వివరాలు 8లో..